TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 225 | శుక్రవారం 07-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



## గిద్దలూరులో పులిని చంపి
# గోళ్లు తీసుకెళ్లిన వేటగాళ్లు..
## ఏడుగురి అరెస్ట్




అమరావతి: నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన రెండు పులులలో ఒకదాన్ని వేటగాళ్లు చంపినట్లు అటవీశాఖ సలహాదారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఛైర్మన్ మల్లికార్జునరావు తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో పులుల మృతిపై ఆయన వివరణ ఇచ్చారు.

2లో

# ప్రధాని విదేశీ టూర్ల వ్యయం 550 కోట్లు..
## వచ్చిన ఎఫ్‌డీఐలు 30 లక్షల కోట్లపైనే..



ప్రధాని మోదీకి విదేశీ ప్రయాణాల ఖర్చులకు సంబంధించి విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. 2025లో మొత్తం 23 దేశాల్లో పర్యటించగా, ఇందుకోసం రూ.187 కోట్లు ఖర్చు అయినట్లు తెలిపింది. 2021 నుంచి విదేశీ ప్రయాణాల కోసం మొత్తంగా సుమారు రూ.550 కోట్లకుపైగా ఖర్చయ్యిందని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.74 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది. ప్రధాని మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాలపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖితపూర్వక

2లో

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చట్టానికి
# క్యాబినెట్ ఆమోదం






- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చట్టానికి ఆమోదం
- నూతన పీపీపీ విధానం 2026 రూపకల్పన
- పాదాచారుల భద్రతకు ప్రత్యేక పాలసీ
- ఆక్వా రైతులకు రూ.1150 కోట్ల విద్యుత్ రాయితీ
- దిశ బిల్లు ఉపసంహరణకు ఆమోదముద్ర
- మోతడకలో ల్యాండ్ పూలింగ్ పథకానికి అంగీకారం
- అమరావతిలో రైల్వే లైన్, ఐఆర్ఆర్ నిర్మాణం
- మొబైల్ టవర్లకు ఉచిత భూమి, విద్యుత్ రాయితీ

2లో

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం
## గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



వివరాలు 2 లో..

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి
### బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో మంత్రులకు లోకేశ్ పిలుపు



స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని మంత్రులకు విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో కూటమి జయకేతనం ఎగరేసేలా మంత్రులంతా కష్టపడాల్సి ఉంటుందన్నారు.

2లో

# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు
## అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం
### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

- ఆగస్టు 15 నుంచి తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల ల్యామినేటెడ్ పీడీఎస్ కార్డుల పంపిణీ
- సంగారెడ్డిలో సీఎం చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం
- 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ
- మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పంపిణీ
- పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలు ఆర్డీవోలకు



తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ పక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం

2లో

# పాఠశాలలో విద్యార్థికి పాముకాటు..
## చికిత్స పొందుతూ మృతి



నారాయణపేట: నారాయణపేట జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పాముకాటుతో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎక్లాస్‌పూర్‌లో ఈ ఘటన జరిగింది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న రంజిత్ (8) గురువారం తరగతి గదిలో ఉండగా పాము కాటువేసింది. వెంటనే ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రంజిత్ మృతి చెందాడు. విద్యార్థి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ఢిల్లీకి కప్పం కట్టే పరిస్థితి మళ్లీ వచ్చింది: కేటీఆర్



హైదరాబాద్: ఢిల్లీ పార్టీల చేతిలో రాష్ట్రం మళ్లీ తల్లడిల్లుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాక కూడా సామంతుల్లా ఢిల్లీకి కప్పం కట్టే పరిస్థితి మళ్లీ వచ్చిందని విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నీరు పుష్కలంగా ఉన్నా కాళేశ్వరం, పాలమూరు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి ఆన్ చేయడం లేదని విమర్శించారు. నిధులు ఢిల్లీకి పంపడం తప్ప సీఎం చేస్తున్నది ఏమీ లేదని ఆరోపించారు.

# నీటి వాటాలు ఖరారు చేయండి..
# కేఆర్ఎంబీకి ఏపీ ప్రభుత్వం లేఖ

అమరావతి: కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఛైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేందుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ, తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# సంపాదకీయం

## పొంచివున్న నైపుణ్యాల సంక్షోభం




ఢిల్లీలో జరిగిన జెన్ జీ ఆందోళనలు ఉవ్వెత్తున ఎగసి విస్తరించటం దేశాన్ని నివ్వెరపరిచింది. 'నీట్' పరీక్షాపత్రం లీక్ పట్ల ఆగ్రహంగా మొదలైన యువత నిరసన.. చివరకు పెరుగుతున్న నిరుద్యోగం, సామాజిక నిరాశా నిస్పృహల పట్ల ప్రతిఘటనోద్యమంగా పరిణమించింది. డిగ్రీలున్నా ఉద్యోగాలు రాకపోవటం, ఆకాంక్షలు పెరుగుతున్నా తగినంతగా అవకాశాలు లేకపోవటం యువతను తిరగబడేలా చేసింది. ప్రవేశ పరీక్షాపత్రం లీకవటం యువతను సమీకరించే ఒక నిప్పురవ్వ మాత్రమే. దాని వెనక దాగివున్న సంక్షోభం నిజమైనది, సంక్లిష్టమైనది.

పాఠశాలల్లో కావచ్చు, కాలేజీల్లో కావచ్చు.. మన విద్యావ్యవస్థ చాలామేర కుప్పకూలింది. పిల్లల్లో 80శాతం మంది స్కూలు విద్యలో పాసవుతున్నారు కానీ, వారికి చదువులో ఎటువంటి నిజమైన పునాదీ ఉండటం లేదు. ఇందులో వారి తప్పు కూడా ఏమీ లేదు. బట్టీపట్టటం ద్వారా నేర్చుకోవటం, మూకుమ్మడి కాపీయింగ్‌లతో పాసవటం అనే అవ్యవస్థ వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోంది.

రెండోది, విద్యార్థులు ఏం నేర్చుకున్నారో బేరీజు వేసే పరీక్షా పద్ధతులు అర్థరహితంగా ఉండటంతో.. అత్యధిక శాతం ఆరాటపడే 'స్టెమ్' (సైన్స్--టెక్నాలజీ--ఇంజినీరింగ్--మ్యాథ్స్) కోర్సుల్లో చేరేందుకు ప్రత్యేకంగా పోటీ ప్రవేశ పరీక్షలు అవసరమయ్యాయి. మూడోది, చాలా సందర్భాల్లో రాష్ట్రాలు నిర్వహించే పరీక్షా పద్ధతుల్లో విశ్వసనీయత లోపిస్తోంది. బోర్డు ప్రమాణాల్లో రాష్ట్రాల మధ్య భారీ అంతరం ఉంటోంది. దీంతో, ప్రామాణిక, నిష్పాక్షిక, న్యాయమైన బేరీజు కోసం దేశవ్యాప్తంగా ఒకే ప్రవేశ పరీక్ష అవసరమవుతోంది.

నాలుగోది, వైద్య కళాశాలలు పుట్టగొడుగుల్లా పెరిగినప్పటికీ, ఎంపిక చేసిన కొన్ని కళాశాలలు మాత్రమే యువ మెడికోలకు కనీస ప్రమాణాల శిక్షణను అందించగలుగుతున్నాయి. కాబట్టి, లక్షలాది మందికి వైద్య కళాశాలల్లో సీట్లు అందుబాటులో ఉన్నా, మెరుగైన కొన్ని కళాశాలలకే డిమాండ్ ఉంది. వాటిల్లో చేరేందుకు ఉత్తమ ర్యాంకుల కోసం విపరీత పోటీ ఉంటోంది.

అయిదోది, మెడికల్ పోటీ ప్రవేశ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేసే డిమాండ్‌కు అనుగుణంగా అనేక కోచింగ్ సెంటర్లు వెలిశాయి. పదవ తరగతి తర్వాత శిక్షణ--చదువును విభాగాలవారీ ప్యాకేజీలతో అందించనారంభించాయి. పోటీ, పాఠశాల పునాదులు బలహీనంగా ఉండటం వల్ల.. ఆ రెండేళ్లపాటు యువ విద్యార్థులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.

ఇంత మితిమీరిన ఒత్తిడి వాతావరణంలో, పరీక్షా పత్రం లీక్ అయిందంటే-- అది యువతకు, వారి తల్లిదండ్రులకు శరాఘాతమే. ఈ నేపథ్యంలో నీట్ పేపర్ లీక్ అంతటి అలజడికి దారితీయటంలో ఆశ్చర్యమేమీ లేదు. విద్యార్థులు, తల్లిదండ్రుల బాధను గ్రహించి కేంద్ర ప్రభుత్వం సహానుభూతితో సకాలంలో బలంగా స్పందించి ఉండాల్సింది. రాజకీయంగా సున్నితంగా వారితో కూర్చుని మాట్లాడాల్సింది. అలాగాక, సవాలక్ష సమస్యల్లో ఇదొకటి అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించింది. భారీఎత్తున యువత స్వచ్ఛందంగా తరలివచ్చే ఓ ఉద్యమానికి నిప్పురవ్వ రాజుకుంటోందని అంచనా వేయలేకపోయింది.

అధికారాన్వేషణలో మునిగితేలే మనలాంటి సమాజంలో ఇలాంటి తక్షణ రాజకీయ పర్యవసానాలు రసవత్తరంగా అనిపిస్తాయిగానీ, మనం ఆ నిప్పురవ్వను దాటి ఆలోచించాలి. ఏమాత్రం ఆజ్యం తగిలినా ఓ పెద్ద విస్ఫోటనానికి దారితీసే మూలాల్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. మన 'విద్య--నైపుణ్యాలు-- ఉపాధి అవకాశాల' అభివృద్ధి వలయాన్ని దెబ్బతీసే ఒక లోతైన సంక్షోభం అందులో దాగివుంది.

ప్రస్తుతం మన దేశంలో ప్రతిష్ఠాత్మక కోర్సుల్లో చేరుతున్నవారికి కూడా నైపుణ్యాలు ఉండటం లేదు. ఉద్యోగాల్లోకి తీసుకోవటానికి చాలామందికి తగిన నైపుణ్యాలు లేవు. 13.5 లక్షల మంది ఇంజినీరింగ్ పట్టభద్రుల్లో కేవలం 15--20శాతం మందికే ఉద్యోగాలకు తగిన కనీస నైపుణ్యాలున్నాయని అంచనా.

ఏళ్ల తరబడి కాలేజీల్లో చదువుకున్నాక, ఒక విలువ లేని డిగ్రీతో యువత బయటకు వస్తున్నారు. వైద్య గ్రాడ్యుయేట్లకు కూడా శిక్షణ అరకొరగా ఉంటోంది. పట్టభద్రుల సంఖ్యతో పొంతన లేకుండా వైద్య పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు అతితక్కువ సంఖ్యలో ఉండటంతో, అందులో చేరగలగటం భగీరథ ప్రయత్నంలా మారుతోంది. ఎలాగోలా మరో ప్రవేశపరీక్షలో నెగ్గి, పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ తీసుకున్న తర్వాత కూడా, వైద్య వృత్తి ప్రాక్టీస్‌కి తగిన నైపుణ్యాలు, నమ్మకం కోసం పేరొందిన వైద్య నిపుణుల వద్ద కొన్నేళ్లపాటు సహాయకులుగా పనిచేయాల్సి వస్తుంది. ఎంతో విలువైనవిగా భావించే 'స్టెమ్' కోర్సుల పరిస్థితే ఇంత ఇబ్బందికరంగా ఉంటే, ఇతర అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ఏటా చేరే సుమారు 90లక్షల మంది విద్యార్థుల పరిస్థితేమిటో ఊహించుకోవచ్చు.

ఉద్యోగ మార్కెట్ ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారిపోతోంది. యూనివర్సిటీ డిగ్రీలు అంతేవేగంగా ప్రాధాన్యాన్ని కోల్పోతున్నాయి. ఈ చదువులోనూ అత్తెసరు ప్రమాణాలుంటే.. ఇక ఆ దుస్థితికి అంతుండదు. కాబట్టి, నైపుణ్యాల అంతరం అనేది మనం తక్షణం దృష్టి సారించాల్సిన అంశం.

ఏ ఆధునిక ఆర్థిక వ్యవస్థకయినా అత్యున్నత నైపుణ్యాలున్న టెక్నోక్రాట్లు పరిమిత సంఖ్యలోను, నైపుణ్యాలున్న శ్రామిక ఉద్యోగులు పెద్దసంఖ్యలోను అవసరం. కానీ భారత్‌లో ఆ పిరమిడ్ తలకిందులుగా ఉంది. భారత్‌లో కేవలం 50శాతం ఐ.టి.ఐ సీట్లు భర్తీ అవుతున్నాయి. కొద్దిమంది యువత మాత్రమే ఐ.టి.ఐల్లో చేరుతున్నారు (సుమారు 13.20 లక్షలు). పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ఇంకా తక్కువమంది (సుమారు 6.4 లక్షలు) విద్యార్థులు నమోదు చేసుకుంటున్నారు. ఇంజినీరింగ్‌లో చేరేవారితో (13.54 లక్షలు) పోలిస్తే, వారి సంఖ్య అలా తక్కువగా ఉండటం ఏ అభివృద్ధి చెందిన దేశంలోనూ కనిపించని సరళి. ఈ కోర్సులన్నిటిలోనూ ఎక్కువమంది విద్యార్థులు నిజమైన నైపుణ్యాలు, ఉత్పాదకత లేకుండా కేవలం సర్టిఫికెట్లు, డిగ్రీలు అందుకుంటారు.

చైనా ప్రతి సంవత్సరం 16.62 లక్షల మంది ఇంజినీర్లకు అద్భుతమైన శిక్షణనిస్తుంది. వారంతా నిజమైన టెక్నోక్రాట్లు, నైపుణ్యాలున్న ఇంజినీర్లు. అదేవిధంగా, ఆ దేశం వృత్తి విద్యలో 56.40 లక్షల యువతకు నిజమైన నైపుణ్యాల్ని అందిస్తుంది. చైనాలో పాఠశాల విద్య పునాదులు కూడా చాలా ప్రామాణికంగా ఉన్నాయి.

మనం స్కూళ్లు, కళాశాలలను దాదాపు అందరికీ అందుబాటులోకి విస్తరించాం. కానీ కొన్ని ఖరీదైన విద్యాసంస్థల్లో తప్ప, చాలా సందర్భాల్లో చదువుల నాణ్యత అధ్వానంగా ఉంటోంది. ఈ మొత్తంలో బాధితులు-- మధ్యతరగతి, పేద కుటుంబాల విద్యార్థులు, తల్లిదండ్రులు. సంపదసృష్టిలో 'జెన్ జీ'కి నిజమైన అవకాశం లభించాలంటే, మన విద్యను, నైపుణ్యాల అభివృద్ధిని సమూలంగా మార్చుకోవాలి.

ఆపైన సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలను సృష్టించటానికి మనం చేయాల్సింది చాలా ఉంది. అది వేరే చర్చ. నిశితంగా పరిశీలించే ప్రతి ఒక్కరికీ విద్యారంగంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం గురించి తెలుసు. యువ జనాభాపరంగా మనకున్న అద్భుతావకాశాల్ని మనం వృథా చేసుకుంటున్నాం. ఆ అవకాశం ఎల్లకాలం కొనసాగదు. త్వరలో ముగుస్తుంది. త్వరపడి, దృఢ సంకల్పంతో వ్యవహరిస్తేనే అవకాశాన్ని మనం సద్వినియోగం గావించుకోగలం.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చట్టానికి క్యాబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి
:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 54వ క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశ వివరాలను సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు తెలిపారు.

**పరిశ్రమలు, పెట్టుబడుల ప్రోత్సాహం**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, వ్యాపార నిర్వహణను మరింత సులభతరం చేసేందుకు 'ఆంధ్రప్రదేశ్ ఆమ్నిబస్ (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) చట్టం, 2026' రూపకల్పనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. పాత నిబంధనలను సరళీకృతం చేస్తూ భారీగా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే దీని ప్రధాన ఉద్దేశం.



**నూతన పీపీపీ విధానం**

రాష్ట్రాన్ని ప్రధాన పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చేందుకు 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానం, 2026' ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఓకే చెప్పింది. వివిధ మౌలిక వసతుల ప్రాజెక్టుల కోసం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద రూ.1,500 కోట్లను కేటాయించారు.

**పాదాచారుల భద్రత, దిశ బిల్లు ఉపసంహరణ**

పాదాచారుల మరణాలను నివారించేందుకు 'ఆంధ్రప్రదేశ్ పెడెస్ట్రెయిన్ సేఫ్టీ అండ్



యునివర్సల్ ఆక్సెస్సిబిలిటీ పాలసీ-2026'ను ఆమోదించారు. కేంద్రం నూతన క్రిమినల్ చట్టాలు తీసుకురావడంతో పాత దిశ బిల్లును ఉపసంహరించుకునేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**రైతాంగానికి, పారిశ్రామిక రంగానికి ఊతం**

ఆక్వాకల్చర్ ఫామ్‌లకు యూనిట్‌కు రూ.1.50 చొప్పున ఇచ్చే విద్యుత్ టారిఫ్ రాయితీని పొడిగించారు. దీనివల్ల ఆక్వా రైతులకు రూ.1150 కోట్ల మేర ప్రయోజనం చేకూరనుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ టవర్ల ఏర్పాటుకు ఉచిత భూమి, రాయితీ విద్యుత్ అందించాలని నిర్ణయించారు.

**అమరావతి అభివృద్ధి పనులు**

అమరావతి మీదుగా కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం మోతడక గ్రామంలో ల్యాండ్ పూలింగ్ చేపడతారు. అమరావతిలో 'అమరావతి ఐ', క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ టవర్ల నిర్మాణాలకు ఆమోదం లభించింది.

**ఇతర ముఖ్య నిర్ణయాలు**

గోదావరి పుష్కరాలు-2027 కోసం 238 స్నాన ఘట్టాల నిర్మాణానికి రూ.210.06 కోట్లు, హంద్రీ-నీవా ఫేజ్-×× మిగిలిన పనులకు రూ.600.48 కోట్లు మంజూరు చేశారు. ఈ సమావేశంలో సమాచార మరియు పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కండి

మొదటిపేజీ తరువాయి

గురువారం కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులతో లోకేశ్ బ్రేక్ ఫాస్ట్ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల్లో మెజారిటీ స్థానాలను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసం, కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిన తీరును అందరికీ తెలియాలని చెప్పారు. ప్రతి ఇంటి వద్దా కనీసం 3 నిమిషాలైనా ఉండి వివరించాలంటూ మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో చర్చించాల్సిన అంశాలపై లోకేశ్ వద్ద మంత్రులు చర్చించారు. ఎల్‌నినో పరిస్థితులను ప్రజలకు అసెంబ్లీ వేదికగా వివరిద్దామని మంత్రి తెలిపారు. జలాశయాల్లోకి వరద రావడం కాస్త ఊరటనిచ్చే అంశమని చెప్పుకొచ్చారు. తొలి ప్రాధాన్యం తాగునీరు, ద్వితీయ ప్రాధాన్యం పశుగ్రాసానికి ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారానికి అసెంబ్లీని వేదిక చేసుకుందామని మంత్రులకు లోకేశ్ వివరించారు.

## నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి: కేంద్రం




నీట్ యూజీ పరీక్షలో పెన్ అండ్ పేపర్ విధానానికి స్వస్తి చెబుతామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. జేఈఈ తరహాలో కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపింది. నందన్ నీలేకని నేతృత్వంలోని హైపవర్ టాస్క్‌ఫోర్స్ సిఫార్సుల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్-యూజీ నిర్వహణపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

పేపర్ లీక్‌లు, వ్యవస్థాగత వైఫల్యాలను తొలగించేందుకు నీట్ నిర్వహణలో సమగ్ర మార్పులు చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇటీవల పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది. మరోవైపు, ఒకవేళ పరీక్షను కంప్యూటర్ విధానంలోకి మారిస్తే.. ఆ విషయంపై ముందే స్పష్టత ఇవ్వాలని వైద్యుల సంఘం కోరింది. కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై స్పందనను తెలియజేయాలని వైద్యుల సంఘంతోపాటు సంబంధిత పిటిషనర్లకు సుప్రీం కోర్టు సూచించింది.

## అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతం



మధ్యశ్రేణికి చెందిన అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని భారత్ విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి విజయవంతంగా ప్రయోగించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రయోగం విజయవంతం అయ్యిందని తెలిపింది. అన్ని ఆపరేషనల్, టెక్నికల్ పారామీటర్లను విజయవంతంగా అందుకుందని వెల్లడించింది.

## జెన్‌జీ ఆందోళనల్లో నిజాయతీ ఉంది - RSS చీఫ్ మోహన్ భాగవత్

దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జెన్‌జీ ఆందోళనలపై ఆర్ఎస్ఎస్ (=ూూ) చీఫ్ మోహన్ భాగవత్ స్పందించారు. జెన్‌జీ తరాన్ని పూర్తిగా విశ్వసిస్తానన్న ఆయన.. మెరుగైన వ్యవస్థ కోసం నిరసన తెలిపే పూర్తి హక్కు వారికి ఉందన్నారు. ముంబయిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న భాగవత్ .. దేశ విద్యా వ్యవస్థపై వ్యక్తమవుతున్న ఆందోళనలు కూడా వాస్తవమైనవేనన్నారు.

"ప్రజాస్వామ్యంలో నిరసన అనేది ఏకాభిప్రాయాన్ని సాధించే ఓ మార్గం. విభిన్న అభిప్రాయాలపై చర్చ జరిగిన తర్వాతే చివరకు ఓ ఏకాభిప్రాయం వస్తుంది. కారణమేదైనా.. వారి వాదనలను వినకుంటే ఆందోళనకు దారి తీయొచ్చు. చర్చలు అనేవి తొలి అడుగుగా ఉండాలి. అవి ఫలించకపోతే ఏం చేయాలన్న దానిపై తర్వాత ఆలోచించవచ్చు. జెన్‌జీలో నెలకొన్న ఆందోళనలు నిజమైనవి. వారి నిజాయతీని విశ్వసిస్తా" అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

యువత సోషల్ మీడియా వినియోగంపైనా భాగవత్ స్పందిస్తూ.. దుష్ప్రభావాలను ఎదుర్కొనేందుకు వాటిని నిషేధించడం పరిష్కారం కాదన్నారు. సమాజం స్వీయ క్రమశిక్షణను పాటించాలని, ఆన్‌లైన్‌లో ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు దానిని ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియమ, నిబంధనలు అవసరమేనని.. అయితే, ప్రజల్లో వైఖరిలో మార్పు వస్తేనే అవి సఫలమవుతాయని అభిప్రాయపడ్డారు.

## గిద్దలూరులో పులిని చంపి గోళ్లు తీసుకెళ్లిన వేటగాళ్లు..

మొదటిపేజీ తరువాయి

"నల్లమల అడవుల్లో రెండు పులులు మరణించాయి. ఆత్మకూరు రీజియన్‌లో ఒకటి, గిద్దలూరు అటవీ ప్రాంతంలో మరొకటి మృతిచెందాయి. గిద్దలూరులో పులిని వేటగాళ్లు చంపారు. తుపాకీతో కాల్చడంతో బుల్లెట్ తగిలి మరణించింది. పులి మృతిచెందిన తర్వాత దాని గోళ్లు తీసుకెళ్లారు. ఈ ఘటనలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశాం. వారి నుంచి పులిగోళ్లు స్వాధీనం చేసుకున్నాం. ఆత్మకూరు రీజియన్‌లో చనిపోయిన పులిది సహజ మరణమే. ముళ్లపందిని తినబోయి.. దాని ముల్లు గుచ్చుకోవడంతో చనిపోయింది" అని మల్లికార్జునరావు వివరించారు.

## ప్రధాని విదేశీ టూర్ల వ్యయం 550 కోట్లు..

మొదటిపేజీ తరువాయి

నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి: కేంద్రం

ఈ ఏడాదిలో ఇప్పటివరకు పీఎం చేపట్టిన విదేశీ పర్యటనల కోసం రూ.74.58 కోట్లు ఖర్చు అయ్యింది. జులై 6 నుంచి 11 వరకు ఇండోనేసియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించారు.

విదేశీ పర్యటనల కోసం గతేడాది (2025లో) రూ.187 కోట్లు, 2024లో రూ.109 కోట్లు, 2023లో రూ.93 కోట్లు, 2022లో రూ.55 కోట్లు, 2021లో రూ.36 కోట్లు ఖర్చయినట్లు కేంద్రం వెల్లడించింది.

గతేడాది (2025) మొత్తంగా 23 దేశాల్లో పర్యటించారు. ఫ్రాన్స్ (రూ.25 కోట్లు), అమెరికా (రూ.16 కోట్లు), సౌదీ అరేబియా (రూ.15 కోట్లు), బ్రెజిల్ (రూ.17 కోట్లు), చైనా (రూ.10 కోట్లు), బ్రిటన్ (రూ.9 కోట్లు) తదితర దేశాల్లో ప్రధాని మోదీ అధికారిక పర్యటనలు చేశారు. మారిషస్, థాయ్‌లాండ్, శ్రీలంక, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా, మాల్దీవులు, జపాన్, భూటాన్, దక్షిణాఫ్రికా, జోర్డాన్, ఒమన్, ఇథియోపియా దేశాల్లోనూ ప్రధాని మోదీ పర్యటించారు.

వివిధ దేశాలతో సన్నిహిత సంబంధాలను పెంపొందించడానికి.. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశ భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి అత్యున్నత స్థాయి పర్యటనలు దోహదం చేస్తాయని విదేశాంగ శాఖ పేర్కొంది.

ఈ పర్యటనల (ఏప్రిల్ 2021- డిసెంబర్ 2025 మధ్య) సందర్భంగా చేసుకున్న అవగాహన ఒప్పందాల్లో భాగంగా సుమారు 381 బిలియన్ డాలర్ల (రూ.30 లక్షల కోట్ల కన్నా ఎక్కువ) విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చినట్లు తెలిపింది.

## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి

ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

మొదటిపేజీ తరువాయి



ల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్గ÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్ధిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
07-08-2026

# సనాతన ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధి**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు**
**- ఆషాఢ మాసం బోనాల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని 190 దేవాలయాలకు 56 లక్షలు పై చిలుకు రూపాయల చెక్కులకు పంపిణీ చేసిన విప్**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు...ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో గల 190 దేవాలయకు 56 లక్షలు పై చిలుకు రూపాయల చెక్కులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి గార్లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు..హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని కూడా సమానంగా అభివృద్ధి చేస్తున్నామని విప్ పేర్కొన్నారు. బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు, పంటలాభాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా చారిత్రక దేవాలయాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించామని, ముఖ్యంగా భద్రాచలం బాసర వేములవాడ వంటి పలు ప్రధాన ఆలయాల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన ఆలయాల్లో నిత్య ధూప, దీప, నైవేద్యాలు నిరంతరం కొనసాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని, పూజారులకు ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు అందజేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా ఆలయాల్లో నిత్య పూజలు నిరాటంకంగా కొనసాగి లోకక్షేమం సిద్ధిస్తుందని అన్నారు.హిందూ ధర్మం, సనాతన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతగా




భావిస్తున్నామని పేర్కొన్న విప్, తెలంగాణ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించి రాష్ట్రం శాంతి, సుభిక్షాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అలాగే హైదరాబాద్ నగర అభివృద్ధికి భారీగా నిధులు కేటించడం జరిగిందన్నారు... నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని విప్ స్పష్టం చేశారు..

# వేములవాడలో ప్రధాన రహదారిపై కాలనీవాసుల ధర్నా

**- డ్రైనేజీ దుర్గంధం, దోమల బెడద.. నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం పోలీసుల జోక్యంతో విరమించిన నిరసన ... శాశ్వత పరిష్కారానికి డిమాండ్**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

వేములవాడ పట్టణంలోని మూడో వార్డు కట్ట మైసమ్మ ఆలయం ముందు గల ఒక భవంతి నుంచి నిరంతరం పారుతున్న మురుగునీటి సమస్యపై స్థానిక ప్రజలు గురువారం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. రహదారిపై మురుగునీరు చేరడంతో పాటు తీవ్ర దుర్గంధం వస్తోందని, కాలనీవాసులు రాకపోకలు సాగించలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు భవన యజమానికి ఈ విషయమై పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని, కనీస



బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. అలాగే పట్టణ మున్సిపల్ అధికారులకు సైతం అనేకసార్లు విన్నవించినా సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో నిల్వ ఉంటున్న మురుగునీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి కాలనీలో విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని, చిన్న పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. మురుగు నీటి వల్ల కలిగే దుర్గంధాన్ని భరించలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాహనాలను అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఆ ప్రాంతంలో కాసేపు తీవ్ర గందరగోళం, ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు తమ ధర్నాను విరమించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన యజమానిపై చర్యలు తీసుకుని, డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జయశంకర్ సార్ స్ఫూర్తితోనే బీసీల సాధికారత: పొలాస నరేందర్

**- వేములవాడలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**
**- ఆత్మగౌరవం, హక్కుల సాధనకై ఉద్యమిద్దాం: బీసీ సాధికారిత సంఘం**
**- తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి... బీసీల హక్కులపై సమరశంఖం**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంత కర్త, స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలోని సంఘ భవనంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి భావపూర్వక నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి, మలిదశ ఉద్యమాల్లో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థి దశ నుంచి తుది శ్వాస వరకు నీళ్ళు, నిధులు, నియామకాలు, సంక్షేమం మరియు అభివృద్ధిలో ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై సమరశంఖం పూరించిన మహనీయుడని గుర్తుచేసుకున్నారు.జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమ న్యాయం సాధించుకోవాలని అన్నారు. బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రక్షణ చట్టాల సాధనతో పాటు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా, కోటా లభించే వరకు ఉద్యమిద్దామని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఇళ్ళందుల వెంకటేష్, ఉయ్యాల భూమయ్య




గౌడ్, చింతల కోటి రామస్వామి గౌడ్, బుర్ర దశ గౌడ్, కనపర్తి సుధాకర్, బర్గుపెల్లి రామస్వామి, కూరగాయల దేవయ్య, అద్దంకి సత్తయ్య, చింతలటానం అనిల్, ఎం. లింబాద్రి, హెలపతి, నర్సయ్య, గణేష్, జీ. రాజు, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రజా సమస్యలపై కమిషనర్‌కు వినతి



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

పట్టణంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలను తొలగించి, యజమానులకు నోటీసులు ఇవ్వాలని కోరారు. అలాగే మూతపడిన తాగునీటి ప్లాంట్లను పునరుద్ధరించాలని, నిలిచిపోయిన డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భగవంతరావునగర్‌లో తరచూ నీరు నిలిచిపోవడానికి ప్రధాన కారణమైన మెయిన్ డ్రైనేజీ సమస్యను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు లేవనెత్తిన సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పోతుగల్ లో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు




ముస్తాబాద్/ ఆగస్టు 6 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ?పోతుగల్ గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు ?తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా,ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో,నిర్వహించారు?ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, బిడ్డ జన్మించిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు పసికందులకు మొదటి టీకా వంటివని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని తెలిపారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అపోహలను పక్కన బెట్టి ప్రతి మాతృమూర్తి బిడ్డ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు,బాలింతలకు అందజేసే పౌష్టికాహారం (గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు మరియు బాల అమృతం) ప్రాముఖ్యతను వివరించారు.?ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గీత, భాగ్య, గంగాలక్ష్మి ,ఏఎన్ఎ రేఖ, ఆయాలు,ఆశా వర్కర్లు కల్పన,గ్రామ మాతృ మూర్తులు (తల్లులు), గర్భిణులు మరియు పసిపిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఆచార్య ప్రొ.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**తెలంగాణా సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్**
**-ఎస్ ఐ వెంకట్రాజం**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06






వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం ఆయన చిత్ర పటానికి పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ బాపు రెడ్డి,శంకర్ కానిస్టేబుల్ లు నరహరి,రాజశేఖర్,సంతూ,లతీఫ్, వినయ్, దేవరాజం హోమ్ గార్డ్ ఇలియాస్ పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్ల సమస్యలు త్వరగా పరిష్కరించాలి: ఎమ్మెల్యే జారె

ప్రజాదివాస్ ఆగస్టు 06

అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హౌసింగ్ కార్పొరేషన్ అధికారులను కోరారు. గురువారం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ తెలంగాణ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియలో తలెత్తుతున్న సాంకేతిక, పరిపాలనాపరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా లిస్ట్-2, లిస్ట్-3 పరిధిలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై సమగ్రంగా చర్చించి, అర్హులైన పేదలకు త్వరగా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.లబ్ధిదారుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

TGTEL/25/A0827 ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక

07-08-2026

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గ్రామ పాలన అధికారి జిపిఓ...

మెట్‌పల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 06



జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం ఆత్మకూరు గ్రామ పాలన అధికారి (జీపీఓ) మాత రాజేష్ 5 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పట్టా పాసుపుస్తకంలో పేరు మార్పునకు సంబంధించి తాను సిద్ధం చేసిన విచారణ నివేదికను పైఅధికారులకు సమర్పించేందుకు ఆయన ఫిర్యాదుదారుని నుండి 5 వేల రూపాయలు డిమాండ్ చేసి తీసుకున్నారు. సమాచారం అందుకున్న కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు ఆత్మకూరులోని జీపీఓ కార్యాలయంలో దాడి చేసి రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన హ్యాండ్‌బ్యాగ్ నుండి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని కెమికల్ టెస్ట్ నిర్వహించగా నిర్ధారణ అయింది. నిందితుడిని అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టున్యాయమూర్తి ముందు హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు 1064 టోల్ ఫ్రీ నంబర్‌ను లేదా ఏసీబీ సోషల్ మీడియా వేదికలను సంప్రదించాలని సూచించారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా 17వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో ఘన నివాళి

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 06



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, మహోన్నత మేధావి, ఉద్యమ స్ఫూర్తిదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. ఛటర్జీ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అంకితభావంతో చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ఉద్యమం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. అలాగే ఆయన విద్యావేత్తగా, మేధావిగా, సమాజ చైతన్యవేత్తగా చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలందించాలని కమాండెంట్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ గారు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ జీవితం యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో సమాజ అభివృద్ధి, ప్రజాసేవ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బెటాలియన్‌లోని అధికారులు, ఆర్.ఐలు (=×ం), ఆర్ఎస్ఐలు (=ా×ం), మినిస్టీరియల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన ఆశయాలను ఆచరిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం గౌరవప్రదమైన వాతావరణంలో నిర్వహించబడగా, బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు తమ ప్రగాఢ నివాళులు అర్పించారు.

# వెంకటంపల్లిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు, ఆచార్య జయశంకర్ జయంతి

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06



వేములవాడ గ్రామీణ మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో 'తల్లిపాల వారోత్సవాల' కార్యక్రమాన్ని సర్పంచ్ ఆవునూరి లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంపొందించే దివ్యౌషధమని, శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే ప్రధాన ఆధారమని పేర్కొన్నారు. అనంతరం బాలింతలకు, పిల్లల తల్లులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న గుడ్లు, బాలామృతం మరియు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెలిచాల మల్లేశం, వార్డు సభ్యులు బండ బాబు, పసునూరి స్వరూప, పంచాయతీ కార్యదర్శి బూర నవీన్, జీపీఓ రాధా శేఖర్, అంగన్వాడీ టీచర్ బండ అంజలి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆవునూరి వెంకటేష్, స్థానిక ప్రజలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

# హన్మాజీపేట కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆవునూరి కార్తీక్ నియామకం

- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడికి అందేలా కృషి చేస్తా
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడుగుజాడల్లో గ్రామ అభివృద్ధికి పాటుపడతాం
- తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా ఉన్నత విద్యావంతుడైన ఆవునూరి కార్తీక్ నియమితులయ్యారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్ గురువారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. చదువుకున్న విద్యావంతుడైన యువకుడికి పార్టీ గ్రామ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువజన శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తన నియామకంపై నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవునూరి కార్తీక్ స్పందిస్తూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, మండల అధ్యక్షుడు సోయినేని కరుణాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు మరియు హనుమాజీపేట కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు గ్రామంలోని ప్రతి అర్హునికి అందేలా తన వంతుగా సాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన నియమ నిబంధనలు, సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తూ, గ్రామంలో పార్టీ బలోపేతానికి, గ్రామ ప్రగతికి శ్రమిస్తానన్నారు.



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడుగుజాడల్లో నడుస్తూ హనుమాజీపేట సమగ్ర అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఒక ఉన్నత విద్యావంతుడికి, యువతరానికి పార్టీలో తగిన ప్రాధాన్యతనిస్తూ ఈ నియామకం చేపట్టినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# 11వ వార్డు లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- శిశువుల సమగ్ర ఎదుగుదలకు తొలి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరి
- కార్యక్రమంలో పాల్గొన్న 11వ వార్డు కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06



వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11వార్డు భవాని నగర్ లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భిణులకు తల్లిపాల విశిష్టతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... "శిశువుల సమగ్ర ఆరోగ్యానికి, శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు అమృతం లాంటివి. బిడ్డ జన్మించిన తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. తల్లిపాలలో ఉండే పోషకాలు బిడ్డను పలు రకాల ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి కాపాడతాయి" అని "తల్లిపాలు బిడ్డకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా ఎంతో శ్రేయస్కరం. తొలి పాలు (ముర్రు పాలు) బిడ్డకు వేసే మొదటి టీకా వంటివని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు... అనంతరం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీనాక్షి, ఆశా వర్కర్ జయశీల, ఉమా వార్డు తల్లులు స్థానిక మహిళలు పాల్గొన్నారు..

# గ్రేవ్, పోక్సో కేసుల్లో నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి.

- వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట భద్రత, ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలి.
- వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్.

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

గురువారం వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని రాజన్న జోన్-3 డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ మరియు ట్రయల్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నాణ్యమైన (క్వాలిటీ) దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. ప్రతి కేసులో న్యూా ప్రకారం దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో 5ూ అమలును పరిశీలించిన డీఐజీ ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహిస్తూ 5ూ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతిభద్రతల పరిరక్షణకు సీఐలు, ఎస్ఐలు నిరంతరం చర్యలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడకు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన




డీఐజీ. అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో డీఐజీ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డీఐజీకి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. డిఐజి వెంట ఎస్పీ మహేష్ బి. గితే, డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ లు, ఎస్.ఐ లు ఉన్నారు.

# నారాయణపూర్ గ్రామసభలో సర్పంచి భర్త ఆత్మహత్యాయత్నం.. 13 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు!

**- వేధింపులు తాళలేక సర్పంచి భర్త ఆత్మహత్యాయత్నం**

**- బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 06

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. నారాయణపూర్ జలాశయం అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామం మొత్తాన్ని ముంపు ప్రాంతంగా ప్రకటించేందుకు తీర్మానం చేయాలంటూ కొందరు సర్పంచి దీకొండ బాబాలక్ష్మిపై తీవ్ర ఒత్తిడి తెచ్చి వేధింపులకు గురిచేశారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య గొడవ జరగడంతో, తీవ్ర మనస్తాపానికి గురైన సర్పంచి భర్త మధు ఇంటికి వెళ్లి మోతాదుకు మించి మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.సమాచారం అందుకున్న ఎస్సై వంశీకృష్ణ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, పోలీసు వాహనంలో బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తూ మార్గమధ్యలో అంబులెన్స్‌లోకి మార్చి కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి చేర్చారు. సర్పంచి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దామోదరరెడ్డి, వెంకటరమణ, శంకర్, చిన్న నజీర్, అనిల్, రాజేందర్, మహేశ్, మల్లేశ్, హరిబాబు, శ్రీపతి చారి, రాము, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు మరికొందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మధును చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.





బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధి సభలో రాజకీయ కక్షలతో ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే మండిపడ్డారు. బాధితుడి కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# ఘనంగా పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు..

ప్రజాదివాస్



కామారెడ్డి పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ పితామహుడు ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ కాళికా దేవి ఆలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన సంఘం సభ్యులు కామన్ వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దిశానిర్దేశం చేసి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షకు సైద్ధాంతిక పునాదులు వేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమానికి బలమైన ఆలోచనా దిశను చూపిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వై. బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి వడ్ల సురేష్, ఉపాధ్యక్షుడు కేశవులు, కోశాధికారి శంకర్, భాస్కర్, బెజ్జంకి రాజు, రవి నాగభూషణం, హన్మండ్లు, మార్కంటి శ్రీనివాస్, శేషు, రామకృష్ణ, చక్రం, రమణ, చందు, వినయ్‌తో పాటు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్ మండల బీజేపీ కార్యవర్గ సమావేశం 'హర్ ఘర్ తిరంగా' యాత్ర విజయవంతానికి కార్యాచరణపై చర్చ

**- మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ముఖ్య అతిథిగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ హాజరు**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 06

వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నంది కమాన్ చౌరస్తాలోని మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అలాగే 'హర్ ఘర్ తిరంగా' యాత్ర విజయవంతం కోసం మండల నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా



అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత విస్తరణ, హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై నాయకులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జాతీయ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు తుమ్మల రాజవ్వ, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మంత్రి సంతోష, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, మండల కార్యదర్శి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు సురువు వెంకట్, రేగుల పరశు రాం, అంజన్న యాదవ్, గుగ్గిళ్ల శేఖర్ గౌడ్, చల్ల నర్సయ్య, పెరంగని మల్లేశం, పోచంపల్లి భాను, పల్లెబోయిన శేఖర్, బూత్ అధ్యక్షులు ఎడ్ల హరీష్, లింగంపల్లి సాయికృష్ణ, చింతకుంట నర్సయ్య, కంసాని రాము, మధు, తుమ్మల సాయిర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో భేటీ



ప్రజాదివాస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు, డీసీసీ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా వంశీకృష్ణ, శ్రీ శంకరయ్య, ЋూxజజЌ సెక్రటరీ సంపత్, డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సంజీవ్ లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రజా ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పై , త్వరలో ఖాళీ అవుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థి ఎంపిక పై, అలాగే, కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల పై అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.ЋూxజజЌ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గార్ల ఆదేశాల మేరకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి 50 పుస్తకాల విరాళం

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ప్రజాదివాస్ ఆగస్టు 06

సిరిసిల్ల అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. టి. శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల శారీరక విద్యా సంచాలకులు శ్రీ జి. శ్రీధర్ రావు గారి సతీమణి శ్రీమతి జి. నీలిమ శ్రీధర్ గ్రంథాలయానికి 50 విలువైన పుస్తకాలను విరాళంగా అందజేశారు.విరాళంగా అందించిన పుస్తకాలలో జనరల్ నాలెడ్జ్, నిఘంటువులు తదితర విద్యా సంబంధిత గ్రంథాలు ఉన్నాయి. ఈ పుస్తకాలు విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవడంలో, భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో, విజ్ఞానాన్ని విస్తరించుకోవడంలో ఉపయోగపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ. టి. శంకర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పుస్తకాలను విరాళంగా అందించిన శ్రీమతి జి. నీలిమ శ్రీధర్ గారిని అభినందించారు. పుస్తక దానం అత్యున్నత దానమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు గ్రంథాలయ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.గ్రంథాలయ ఇన్‌చార్జి డా. కె. వై. కరుణ దాతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ పుస్తకాలు విద్యార్థుల విద్యా ప్రగతికి, ముఖ్యంగా



పోటీ పరీక్షల సన్నద్ధతకు ఎంతో తోడ్పడతాయని అన్నారు.కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఎ. ప్రసాద్, అధ్యాపకులు నిర్మల, శివాని తదితరులు పాల్గొని దాతృత్వాన్ని అభినందించారు.

# గద్దర్ గళం ప్రజల గానం,, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజాదివాస్




ప్రజాయుద్ధ నౌక గద్దర్ ప్రజల నోట పల్లవి, ప్రజల కష్టాల చరణాలు ఉద్యమ చైతన్య సప్తస్వరాలు. తిరుగుబాటు గళం...నిప్పులు చిమ్మే కలం... ఉగ్రూతలుగించే గానం... తెలంగాణ అస్తిత్వ పతాక వీరుడు గద్దర్. బాలల బతుకుల రాగం, బస్తీల బానిసల దుఃఖ గాథ, రక్త ధారలతో రాసిన సమానత్వ గీతం, వెలుగునిచ్చే విప్లవ దీపం. ప్రజల కోసం పాడిన ప్రతి పదం గుండెల్లో గర్జించే తుపాకీ స్వరం, అణచివేతను ఢీకొన్న కవిత్వం, విడుదలకై దహించే అగ్ని రాగం. ఈ రోజు ఆయన వర్ధంతి సందర్భం, సిలారపు దామోదర రాజనర్సింహ గారు ఆ మహానుభావుని స్మరించుకుంటూ ప్రజల గుండెల్లో జ్వాలగా నిలిచే గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు.ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు.సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు.

# కోర్టు ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

**- బిసి స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి**




రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 06

రాజన్న సిరిసిల్ల బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ తీసుకుని, ఇటీవల విడుదలైన కోర్టు ఉద్యోగ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన ముగ్గురు అభ్యర్థులను బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మరియు సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కోర్టు ఉద్యోగాలు సాధించిన కొత్తకొండ కావ్యశ్రీ, లింగంపల్లి మానస, గసికంటి ప్రత్యూషలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి మాట్లాడుతూ... ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇంతటితో ఆగిపోకుండా ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ ఉచితంగా అందిస్తున్న గ్రూప్ 1, 2, 3, 4, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, పోలీసు ఉద్యోగాల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సును, అలాగే హైదరాబాద్‌లో ఇచ్చే సివిల్స్ ఉచిత కోచింగ్‌ను ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు హరీష్, సురేష్, కిరణ్మయి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ఊపందుకున్న అక్రమ వెంచర్..

**- అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు**
**- అధికారుల ఆదేశాలు లెక్కచేయని వెంచర్ నిర్వాహకులు**
**- అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు**
**- గిరిజన చట్టాలను కాలరాస్తూ హైవే పక్కనే వెంచర్లు**
**- అధికారుల కనుసన్నల్లోనే వెంచర్లు వేస్తున్నారా ?**

ప్రజాదివాస్

చంద్రుగొండ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం చంద్రుగొండ పంచాయతీ పరిధిలో చంద్రుగొండ నుండి కొత్తగూడెం వెళ్లే నేషనల్ హైవే రోడ్డుని ఆనుకొని పెట్రోల్ బంక్ ప్రక్కన గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు వెలిశాయి. ఏప్రిల్ నెలలో అక్రమ వెంచర్ల వ్యవహారంపై పత్రిక లో కథనం ప్రచురించడం జరిగింది వెంటనే స్పందించిన అధికారులు వెంచర్ హద్దులు సైతం తీసివేసినారు. ఏమి జరిగిందో ఏమో నాలుగు నెలల్లోనే అంతా మామూలు అయినట్టు చంద్రుగొండ మండలంలో ఊపందుకున్న వెంచర్లు.అధికారులకు తెలిసి ఈ అక్రమ వెంచర్లు వేస్తున్నారా అనే సందేహం తో ప్రజలు సందేహ పడుతున్నారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు వేయడానికి ఎటువంటి అనుమతులు ఉండవు అయినప్పటికీ వందల ట్రిప్పుల మట్టి వెంచర్లలో పోసి రోడ్లు తయారుచేసి ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ఏ ఒక్క అధికారికీ కూడా కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. హైవే రోడ్డు పక్కనే గిరిజన చట్టాలను తుంగల తొక్కుతూ అక్రమ వెంచర్లు వేసి ప్లాట్లుగా విభజించి సొమ్ము చేసుకుంటున్నా అధికారులకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండడం అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొంటే కొనేవారికి తప్పవు ఇబ్బందులు. ప్లాట్ కొన్నాక ఇల్లు కట్టుకుందామనుకుంటే అనుమతులు ఉండవు కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం అన్ని అనుమతులు ఉన్నాయంటూ మాయమాటలు చెప్పి ఫ్లాట్లను అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఒకసారి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకున్నామ్మా



అంతే సంగతులు డబ్బు తిరిగి రాదు ఫ్లాట్ కూడా తిరిగి రాదు. అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు మోసపోకుండా ప్రజలను కాపాడాల్సిన అధికారులు మాకు ఏమీ తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనవద్దని కొంటె ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతాయో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఎంతో కష్టపడి పైసా పైసాక్కూరీడ పెట్టుకుని ఫ్లాట్ కొనుక్కొని ఇల్లు కట్టుకుందాం అనుకున్న వారి ఆనందం కాస్త బూడిదల పోసిన పన్నీరుగా మిగిలిపోతుంది. కావున అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్లలో ఫ్లాట్లు కొనవద్దని పేపర్ ద్వారా ప్రకటన ఇవ్వాలని కోరుతున్న ప్రజలు.

# ఆచార్య వందనం మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజాదివాస్




ఆరు దశాబ్దాల తపన... తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి ఉద్యమ జ్వాలను రగిలించిన మహోన్నత ఉద్యమ శిఖరం మీరు, తెలంగాణ సిద్ధాంతాన్ని విశ్వవ్యాప్తంగా వినిపించిన సిద్ధాంతకర్త, ఉద్యమానికి ఊపిరి పోసిన స్ఫూర్తి ప్రదాత, జన హృదయాలలో నమ్మక దీపం వెలిగించిన తెలంగాణ ఆత్మ గీతం మీరు, నిరాడంబర జీవితం, తెలంగాణ కోసం సర్వం ధారపోసిన నిజమైన మహనీయుడు, జయంతి సందర్భంగా సిలారపు దామోదర రాజనర్సింహ గారు అనంత గౌరవంతో, అఖండ గర్వంతో, ఆచార్య జయశంకర్ గారికి ఘన నివాళు లు సమర్పిస్తున్నారు జయశంకర్ శ్వాసే ఉద్యమ ధ్వని, తెలంగాణ గుండెలో చిరస్థాయి జ్యోతి,ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతోత్సవ శుభాకాంక్షలు.సిలారపు దామోదర రాజనర్సింహ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు.

# కార్పొరేషన్ డివిజన్లలో ఎలక్ట్రికల్ స్ట్రీట్ లైట్లు (విద్యుత్ వీధిలైట్లు)ఏర్పాటు చేయాలి

**- పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**
**- డివిజన్లలో పలు సమస్యలపై సమావేశంలో మాట్లాడిన విమలాదేవి**

ప్రజాదివాస్



కొత్తగూడెం కార్పొరేషన్ లోని డివిజన్లలో స్ట్రీట్ లైట్లు (విద్యుత్ దీపాలు) లేకపోవడం వలన ఆయా ప్రాంతాలు అంధకారంగా తయారయ్యాయని, వెంటనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి కోరారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశం కొత్తగూడెంలో బుధవారం రాత్రి వరకు సాగింది. సమావేశంలో పాల్గొన్న విమలాదేవి మాట్లాడుతూ వీధిదీపాలు లేకపోవడం వలన పాములు, క్రిమి కీటకాలు సంచరిస్తున్నాయని, దొంగలు పడుతున్నారని, సత్వరమే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.పారిశుధ్యాన్ని మెరుగు పరచండి : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పాత పాల్వంచ లో, డ్రైన్లలో చెత్తా, చెదారం కొట్టుకు వచ్చాయని, సరైన సిబ్బంది లేకపోవడం వలన ఇబ్బందులకు గురి అవుతున్నామని, పారిశుధ్య సిబ్బందిని పెంచి, శానిటేషన్ పనులు మెరుగు అయ్యేలా చర్యలు చేపట్టాలని విమలాదేవి కోరారు.మిషన్ భగీరథ పైప్‌లైన్ ఏర్పాటు చేయండి పాత పాల్వంచ లోని 46వ డివిజన్‌లో కొన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్లు ఏర్పాటు చేయలేదని, దానివలన కొంత మంది కి మంచి నీటి సరఫరా అందడం లేదని, సత్వరమే స్పందించి పైప్‌లైన్లు ఏర్పాటు చేయాలని కొత్వాల విమలాదేవి కోరారు. స్పందించిన కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, కమిషనర్ సుజాతలు సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశించారు.

# బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని 10 ధాబాలకు నోటీసులు..

**- అక్రమ మద్యం విక్రయాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు ఎస్ఐ రాజు హెచ్చరిక**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అక్రమ మద్యం విక్రయాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రత్యేక నిఘా నిర్వహిస్తూ గురువారం పరిధిలోని 10 ధాబాల యజమానులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు.బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో ధాబా యజమానులతో సమావేశం నిర్వహించి, చట్టాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ధాబాలను అక్రమ కార్యకలాపాలకు కేంద్రాలుగా మార్చేందుకు ఎలాంటి అవకాశం కల్పించవద్దని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని







హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ, ధాబాలలో అక్రమంగా మద్యం విక్రయించడం, మద్యం సేవించేందుకు ప్రత్యేకంగా సిట్టింగ్ ఏర్పాటు చేయడం, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సహకరించడం వంటి చర్యలు తీవ్ర నేరాలుగా పరిగణిస్తామని తెలిపారు. అలాంటి ఘటనలు గుర్తిస్తే సంబంధిత ధాబా యజమానులపై కేసులు నమోదు చేసి, అవసరమైతే బైండోవర్ చర్యలు కూడా చేపడతామని స్పష్టం చేశారు. ఇప్పటికే బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు ధాబా యజమానులపై కేసులు నమోదు చేసి, బైండోవర్ చేసినట్లు వెల్లడించారు.ధాబా యజమానులు తమ వద్దకు వచ్చే ప్రతి వ్యక్తిపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్-112 లేదా బిచ్కుంద పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి ధాబాలో పరిసర ప్రాంతాలు స్పష్టంగా కనిపించేలా నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు.అలాగే ధాబాల ముందు అనుమతి లేకుండా లారీలు లేదా ఇతర భారీ వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని, అలాంటి వాహనాలు నిలిపితే అందుకు సంబంధిత ధాబా యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిబంధనలను ప్రతి యజమాని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రజల్లో అవగాహన పెంచేందుకు ధాబాల వద్ద హెచ్చరిక పోస్టర్లను కూడా పోలీసులు ఏర్పాటు చేశారు.

# పిఎంపి నిర్లక్ష్యానికి ఐదేళ్ల పసిపాప మృతి

**- వికటించిన ఇంజక్షన్..స్పృహతప్పి పడిపోయినా పాప**
**- ఏమీ కాదు లే అని ఇంటికి పంపేసిన వైద్యుడు**
**- గోడకు వాలి ఇంట్లోనే కన్నుమూసిన ఐదేళ్ల ఎల్‌కేజీ విద్యార్థిని**
**- మాల బంజరలో తీవ్ర విషాదం.. ఘటనా స్థలానికి చేరుకుని విచారించిన ఎస్సై రమాదేవి**

ప్రజాదివాస్

సుజాతనగర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మాల బంజారా లో చిన్నారికి జ్వరం వస్తుందని ప్రవేట్ మెడికల్ ప్రాక్టీస్ సాయి భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కి తీసుకు వెళ్లడం జరిగింది . పిఎంపి వైద్యుడి నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం ఐదేళ్ల పసిపాప ప్రాణాలను బలిగొంది. జ్వరంతో వచ్చిన పాపకు మూడు ఇంజక్షన్లు వెంటవెంటనే వేయడంతో స్పృహతప్పి పడిపోయినా చిన్నారి. కనీస మానవత్వం లేకుండా ప్రథమ చికిత్స కూడా అందించకుండా ఇంటికి పంపించివేయడంతో ఆ చిన్నారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ హృదయవిదారక సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం మాల బంజర గ్రామంలో చోటుచేసుకుంది.



పూర్తి వివరాల్లోకి వెళ్తే మాల బంజర గ్రామానికి చెందిన పనిత వెంకటకృష్ణ వేణి దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. పాప స్థానిక పాఠశాలలో (ఎల్‌కేజీ ) చదువుతోంది. కాగా, పాపకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు సుజాతనగర్ మండల కేంద్రంలోని ఓ పిఎంపి డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు. పాపను పరీక్షించిన ఆ వైద్యుడు వెంటవెంటనే ఇంజక్షన్లు వేశాడు. ఇంజక్షన్లు వేసిన కొద్ది క్షణాల్లోనే పాప తీవ్ర అస్వస్థతకు గురై అక్కడే స్పృహతప్పి కిందపడిపోయింది.దీంతో తీవ్ర భయాందోళనకు గురైన తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేయగా,ఏమీ కాదు, ఇంజక్షన్ ప్రభావంతో అలా అయింది.. ఇంటికి తీసుకెళ్లండి అని సదరు పిఎంపి అత్యంత అలసత్వంగా సమాధానమిచ్చాడు. డాక్టర్ మాటలు నమ్మి పాపను ఇంటికి తీసుకురాగా, గోడకు వాలి ఉన్నఫలంగా ప్రాణాలు విడిచింది. ఆర్ఎంపి ఇచ్చిన మోతాదు మించిన మందు వికటించిన ఇంజక్షన్ల వల్లే తమ కళ్ల ముందే కూతురు చనిపోయిందని తల్లిదండ్రులు,




కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.సంఘటనపై సమాచారం అందుకున్న సుజాతనగర్ ఎస్సై రమాదేవి వెంటనే మాల బంజర గ్రామానికి చేరుకుని మృతురాలి ఇంటి వద్ద పరిశీలించారు. పాప మృతదేహాన్ని పరామర్శించి, శోకసంద్రంలో ఉన్న తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించారు. పిఎంపి వైద్యుడి నిర్లక్ష్యమే పాప మృతికి కారణమని ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పిఎంపిలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ అర్హతకు మించి విచ్చలవిడిగా ఇంజక్షన్లు, వేస్తూ సెలెల్లు పెడుతూ ప్రాణాలతో చెలగాటమాడుతున్న పీఎంపీ లు ఆర్ఎంపిలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మాల బంజర గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి మృతికి కారణమైన సదరు పిఎంపిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

# తెలంగాణలో తెల్లరేషన్‌కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది.

**తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారు**



ప్రజాదివాస్

ఈనెల ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ తెలిపారు. అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు. 119 స్థానాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వివరించారు.

## 'డీసీ' వైల్డ్ గ్యాంగ్‌స్టర్ కథ. లోకేష్ కనగరాజ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. సినిమా ప్రేక్షకులకు సరికొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్

స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం 'డిసి'. వామికా గబ్బి, సంజనా కృష్ణమూర్తి హీరోయినన్స్ గా నటిస్తున్నారు. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మించింది. అనిరుధ్ సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ చిత్రం ఆగస్టు 7న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రం తెలుగులో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

### డిసి కథ ఆలోచన ఎప్పుడు మొదలైంది?

-నేను ఎప్పటినుంచో చెప్పాలనుకున్న కథ ఇది. ఒక పార్టీలో లోకేష్‌ని కలిశాను. ఈ ఆలోచన ఆయనకు చెప్పి, మనిద్దరం కలిసి చేస్తే బాగుంటుందని అన్నాను. ఆయనకు కథ చాలా నచ్చింది. వెంటనే ఓకే చెప్పారు. అలా ఈ ప్రాజెక్ట్ మొదలైంది. ఇది ఒక గ్యాంగ్‌స్టర్ కథ. తన ప్రయాణంలో చంద్ర, పార్వతిని కలుస్తాడు. ఆ తర్వాత వీరి ప్రయాణం ఎలా సాగుతుంది అనేదే సినిమా.

టైటిల్‌లో దేవదాస్, చంద్ర, పార్వతి కనిపిస్తున్నారు. కానీ ట్రైలర్‌లో పూర్తిగా గ్యాంగ్‌స్టర్ కథలా ఉంది. టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?

-దేవదాస్, చంద్ర, పార్వతి అనే మూడు పాత్రల కోర్ ఐడియా మాత్రమే దేవదాస్ నుంచి తీసుకున్నాం. కానీ కథ మాత్రం పూర్తిగా కొత్తది. పూర్తిగా డిఫరెంట్ గ్యాంగ్‌స్టర్ స్టోరీ. దేవదాస్ అంటే అందరికీ క్లాసిక్ లవ్ స్టోరీ గుర్తుకు వస్తుంది. అదే పాత్రలను గ్యాంగ్‌స్టర్ ప్రపంచంలో చూపిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథను రూపొందించాను.

లోకేష్ కనగరాజ్ చాలా బిజీ డైరెక్టర్. ఆయనను హీరోగా ఎలా ఒప్పించారు?- లోకేష్ గారు ఇండియాలోనే బిగ్గెస్ట్ డైరెక్టర్. నేను కథ చెప్పిన వెంటనే ఆయనకు బాగా నచ్చింది. అయితే అప్పటికి ఆయన 'కూలీ' సినిమాతో బిజీగా ఉన్నారు. నేను కూడా ఇళయరాజా బయోపిక్ పనుల్లో ఉన్నాను. నా ప్రాజెక్ట్ డిలే అయ్యింది. ఆయన కూలీ తర్వాత ఫ్రీ అయ్యారు. అలా ప్రాజెక్ట్ మొదలుపెట్టాం హీరోగా ఇది లోకేష్ గారికి తొలి సినిమా. అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు.

ఒక దర్శకుడిని డైరెక్ట్ చేయడం ఎలా అనిపించింది?

ఇది నాకు కొత్త కాదు. భారతీరాజా, సెల్వరాఘవన్ గారిని డైరెక్ట్ చేశాను. అలాగే ధనుష్ గారు కూడా దర్శకుడే. దర్శకులతో పని చేయడం ఈజీగా ఉంటుంది. వాళ్లకు సినిమా బాగా తెలుసు కాబట్టి, డైరెక్టర్ విజన్ ని త్వరగా అర్థం చేసుకుంటారు.

'డీసీ' ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుంది?

ఇది హోప్ ఇచ్చే సినిమా. ఎలాంటి అంచనాలు పెట్టుకోకుండా థియేటర్‌కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాను. తప్పకుండా కొత్త అనుభూతిని ఇస్తుంది.



వామికా గబ్బి పాత్ర గురించి చెప్పండి?

-ఈ సినిమాలో వామికా సెక్స్ వర్కర్ పాత్రలో కనిపిస్తుంది. దేవదాస్‌ను కలిసిన తర్వాత ఆమె జీవితం ఎలా మారుతుంది అనేదే ఆమె పాత్ర ప్రయాణం. తన పాత్రలో చాలా మంచి ఆర్క్ ఉంటుంది. వామికా కూడా అద్భుతంగా నటించింది.

సన్ పిక్చర్స్ గురించి?

సన్ పిక్చర్స్ చాలా ప్రతిష్టాత్మకమైన సంస్థ. ఈ కథను కళానిధి మారన్ గారికి చెప్పినప్పుడు ఆయనకు చాలా నచ్చింది. వారి నిర్మాణంలో సినిమా చేయడం నాకు గౌరవంగా అనిపించింది.

అనిరుధ్ సంగీతం గురించి?

అనిరుధ్‌కు ఈ సినిమా కథ, పాత్రల గురించి పూర్తిగా తెలుసు. నేను ఆయనకు ఒకటే చెప్పాను... ఈ సినిమాకు సంగీతం చాలా వైల్డ్‌గా ఉండాలని. ఆయన దేశంలోనే అత్యుత్తమ సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయనతో కలిసి పని చేయడం చాలా ఆనందంగా ఉంటుంది. అద్భుతమైన సంగీతంతో పాటు అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ఇచ్చారు. ఆయన మ్యూజిక్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది.

ఇళయరాజా బయోపిక్ ఎంతవరకు వచ్చింది?

ఆ ప్రాజెక్ట్‌పై పని చేశాం. తప్పకుండా భవిష్యత్తులో ఆ సినిమా మొదలవుతుంది.

తెలుగు హీరోలతో సినిమా చేసే ఆలోచన ఉందా?

ఖచ్చితంగా ఉంది. తెలుగులో చాలా మంది ప్రతిభావంతులైన నటులు ఉన్నారు. మంచి కథ దొరికితే భవిష్యత్తులో తెలుగు హీరోలతో కూడా సినిమా చేయాలని ఉంది.

సినిమాటోగ్రాఫర్ ముఖేష్ గురించి?

ముఖేష్ నా కాలేజ్ జూనియర్. నాకు ఆయన 26 ఏళ్లుగా తెలుసు. ఈ సినిమాకు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. థియేటర్‌లో ప్రేక్షకులకు విజువల్స్ చాలా మంచి అనుభూతిని ఇస్తాయి.

ఏషియన్ సినిమాస్ ద్వారా తెలుగులో విడుదల కావడం గురించి?

ఏషియన్ సినిమాస్ ద్వారా 'డిసి' తెలుగులో విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన సంస్థ. వారి ద్వారా ఈ సినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రావడం గౌరవంగా భావిస్తున్నాను.

ఆల్ ది బెస్ట్

-థాంక్ యూ

## నేచురల్ స్టార్ నాని, శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరుకూరి, SLV సినిమాస్ 'ది ప్యారడైజ్' మునుపెన్నడూ చూడని యాక్షన్ బ్లడ్ బాత్ టీజర్ రిలీజ్

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక 'పాన్-వరల్డ్' చిత్రం 'ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన స్పందన లభించింది. పోస్టర్, టైటిల్ గ్లింప్స్‌తో పాటు, చిత్రంలోని మొదటి పాట 'ఆయా షేర్' బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. దర్శకుడు శ్రీకాంత్ ఒడెల ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో, ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. SLV సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.




ఎంతగానో ఎదురుచూస్తున్న ప్యారడైజ్ టీజర్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. "ఇక నుంచి ఈ జాగా ఎవరిది... ఈ దేశం ఎవరిది?" అనే నాని పవర్‌ఫుల్ డైలాగ్‌తో ప్రారంభమైన టీజర్ మొదటి ఫ్రేమ్ నుంచే ప్రేక్షకులను 'ది ప్యారడైజ్' ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. హై-వోల్టేజ్ యాక్షన్, రక్తం చిందించే బ్లడ్‌బాత్ సీక్వెన్స్‌లు, ఇంటెన్స్ విజువల్స్‌తో ప్రతి క్షణం గూస్‌బంప్స్ తెప్పించేలా సాగింది.

టీజర్‌లోని ప్రతి ఫ్రేమ్ భారీ స్థాయి విజువల్ గ్రాండియర్‌ను తలపిస్తుంది. ప్రతి షాట్‌లో శ్రీకాంత్ ఓడెల విజన్ గ్రాండ్ గా కనిపించింది. ఇప్పటివరకు తెలుగు తెరపై చూడని ఓ కొత్త ప్రపంచాన్ని ఈ టీజర్ ఆవిష్కరించింది.

నాని తన కెరీర్‌లో ఎన్నడూ కనిపించని రగ్డ్, ఫెరోషియస్ అవతార్‌లో ప్రేక్షకులను సర్ ప్రైజ్. జడలతో కనిపించిన ఆయన లుక్, కళ్లలోని క్రూరత్వం, బాడీ లాంగ్వేజ్, యాక్షన్‌లో చూపించిన ఇంటెన్సిటీ... ఇవన్నీ కలిసి ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే పాత్రను సూచిస్తున్నాయి.

చివర్లో "ఇరుగు దిష్టి... పొరుగు దిష్టి..." అంటూ నాని చెప్పిన డైలాగ్ టీజర్‌కు పర్ఫెక్ట్ క్లైమాక్స్‌లా నిలిచింది. ఆ ఒక్క డైలాగ్‌తోనే థియేటర్లలో విజిల్స్, గూస్‌బంప్స్ ఖాయమనే ఫీలింగ్‌ను కలిగించింది.

దర్శకుడు శ్రీకాంత్ ఓడెల 'ది ప్యారడైజ్' ఎంత డీటైల్డ్ ప్రపంచాన్ని సృష్టించారో ఈ టీజర్ స్పష్టంగా తెలియజేస్తోంది. విజువల్ డిజైన్, మేకింగ్, యాక్షన్ స్కేల్... ప్రతి అంశంలో ఆయన మరో మెట్టు ఎక్కినట్లు కనిపిస్తోంది.

మోహన్ బాబు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తూ తనదైన స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఆయన పలికిన డైలాగ్ టీజర్‌లోని ఇంటెన్సిటీని మరింత పెంచింది.

కాయదు లోహర్, రాఘవ్ జుయాల్ పాత్రలు కూడా టీజర్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి లుక్స్, స్క్రీన్ ప్రెజెన్స్ కథపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి.

అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్ ను మరోస్థాయికి తీసుకెళ్ళింది. థియేటర్లలో ఈ స్కోర్ మరో స్థాయి అనుభూతిని ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. SLV సినిమాస్ నిర్మాణ విలువలు టాప్ క్లాస్ లో వున్నాయి.

టీజర్ లో నాని నెవర్ బిఫోర్ అవతార్, గూస్‌బంప్స్ పుట్టించే విజువల్స్, శ్రీకాంత్ ఓడెల గ్రాండ్ విజన్ కలిసి సినిమాపై అంచనాలను ఆకాశానికెత్తాయి.

పాన్-వరల్డ్ చిత్రంగా తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24, 2026న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

నటీనటులు: నాని, మోహన్ బాబు, కాయదు లోహర్, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు

సాంకేతిక బృందం:
రచన, దర్శకత్వం: శ్రీకాంత్ ఓదెల
నిర్మాత: సుధాకర్ చెరుకూరి
బ్యానర్: SLV సినిమాస్
DOP: సిహెచ్ సాయి
సంగీతం: అనిరుధ్ రవిచందర్
ఎడిటింగ్: నవీన్ నూలి
ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా
PRO: వంశీ-శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో

## 'బంగారం' సాంగ్ కి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. డీపీ క్రియేషన్స్ లో సినిమాలని నిర్మిస్తాం: సాంగ్ లాంచ్ ఈవెంట్ లో డెమాన్ పవన్





-సోషల్ మీడియాలో వైరల్ మారిన డెమాన్ పవన్, రీతూ చౌదరి 'బంగారం' సాంగ్

బిగ్‌బాస్ ఫేమ్ డెమాన్ పవన్, రీతూ చౌదరి జంటగా నటించిన 'బంగారం' ఆల్బమ్ సాంగ్ విడుదలై సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. మెలోడీ, విజువల్స్, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుండటంతో ఈ పాట ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

మొదటి నుంచి చివరి వరకు ఫీల్‌గుడ్ రొమాంటిక్ వైబ్‌తో సాగే ఈ పాటలో డెమాన్ పవన్, రీతూ చౌదరి స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా ఉండటంతో ఈ పాటను ప్రేక్షకులు మరింతగా ఆస్వాదిస్తున్నారు.

ఈ పాటకు అఫ్రోజ్ అలీ సాహిత్యం అందించడంతో పాటు స్వరపరిచి, స్వయంగా ఆలపించారు. సమీరా భరద్వాజ్ వోకల్స్ పాటకు మరింత అందం తీసుకొచ్చారు. ముఖ్యంగా రంజిత్ రెడ్డి అందించిన మ్యూజిక్ ఈ పాటకు పెద్ద ప్లస్‌గా నిలిచింది. మెలోడీ, బీట్‌లు, అరేంజ్‌మెంట్ అన్నీ కలిసి పాటను మళ్లీ మళ్లీ వినాలనిపించేలా చేశాయి.

మంచి మ్యూజిక్, ఆకట్టుకునే విజువల్స్, ఫ్రెష్ కెమిస్ట్రీతో 'బంగారం' సాంగ్‌కు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ పాట సోషల్ మీడియాలో మంచి ట్రెండ్ అవుతూ మ్యూజిక్ లవర్స్ ప్లేలిస్ట్‌లో చోటు సంపాదించుకుంది.

సాంగ్ లాంచ్ ఈవెంట్ లో డెమన్ పవన్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. బిగ్‌బాస్ ద్వారా నాకు ఎంతో ప్రేమ, ఆదరణ లభించింది. ఆ ప్రేమతోనే ఈ పాటను నిర్మించాను. ఇదంతా మీ అందరి సపోర్ట్ వల్లే సాధ్యమైంది. ఈ వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మా లిరిసిస్ట్, కంపోజర్ అఫ్రోజ్ అలీకి, సింగర్ సమీరా భరద్వాజ్ గారికి థ్యాంక్యూ. చాలా బ్యూటిఫుల్ సాంగ్ ఇచ్చారు. ఈ పాటను మేమంతా ఒక ఫ్యామిలీ మెంబర్స్‌లా ఎంజాయ్ చేస్తూ షూట్ చేశాం. మీ అందరికీ ఈ పాట నచ్చిందని భావిస్తున్నాను. DP క్రియేషన్స్ బ్యానర్‌ను ముందుకు తీసుకెళ్లాలని అనుకుంటున్నాను. అందుకే ఈ సాంగ్‌ను ఇంత గ్రాండ్‌గా లాంచ్ చేశాం. భవిష్యత్తులో డీపీ క్రియేషన్స్‌లో వెబ్ సిరీస్‌లు, సినిమాలు, బిగ్ స్క్రీన్ చిత్రాలు కూడా నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాను. దానికి కూడా మీ అందరి ప్రేమ, అభిమానం కావాలి. ఈ సాంగ్‌లో రీతూ నాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. ఈ పాట కోసం అన్నీ చాలా బాగా కలిసి వచ్చాయి. మా ఫ్యామిలీ, రిలేటివ్స్ కూడా ఎంతో సపోర్ట్ చేశారు. నాగార్జున గారు ఈ సాంగ్‌ను లాంచ్ చేసి చాలా బాగుందని చెప్పడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. అలాగే ఉప్పలపాటి శ్యామలాదేవి గారు ప్రోమో లాంచ్ చేసి లాంచ్ చేసి సపోర్ట్ చేశారు. అందరికీ మరోసారి ధన్యవాదాలు.

రీతూ చౌదరి మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. ఈ సాంగ్‌కు ఇంత మంచి రెస్పాన్స్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ పాటలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా డెమన్ పవన్ కోసం ఈ సాంగ్ చేశాను. పవన్ ఎంతో ప్యాషన్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. షూటింగ్ మొత్తం చాలా సరదాగా జరిగింది. ఈ ప్రయాణంలో తనూజ, అఖిల్, నిసర్గ నాకు చాలా దగ్గరయ్యారు. వాళ్లందరూ ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. మా డైరెక్టర్, మ్యూజిక్ టీమ్, టెక్నీషియన్స్ అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. అందుకే ఈ పాట ఇంత అందంగా వచ్చింది. సోషల్ మీడియాలో కూడా సాంగ్‌కు మంచి రెస్పాన్స్ రావడం చాలా సంతోషంగా ఉంది. అందరూ ఈ పాటను చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మీ అందరి ప్రేమాభిమానాలు ఇలాగే మాపై ఉండాలని ఆశిస్తున్నాను. థ్యాంక్యూ సో మచ్.

సమీరా భరద్వాజ్ మాట్లాడుతూ: అందరికీ థ్యాంక్యూ. పవన్, రీతూ కలిసి చాలా మంచి పాట చేశారు. ఇది నిజంగా బ్యూటిఫుల్ సాంగ్. ఈ పాట మీద నమ్మకంతో వాళ్లు నిర్మించారు. విజువల్స్ కూడా చాలా అద్భుతంగా ఉన్నాయి. తప్పకుండా ప్రేక్షకులు ఈ పాటను ఎంజాయ్ చేస్తారు."

లిరిసిస్ట్, కంపోజర్, సింగర్ అఫ్రోజ్ అలీ మాట్లాడుతూ: ఈ పాట మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. చాలా క్రేజీగా ఈ పాటను రాశాను. మేమంతా ఒక టీమ్‌లా కలిసి ఈ సాంగ్‌ను రూపొందించాం. ఇలాగే మా ప్రయత్నాన్ని అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ: ఈ పాటకు వస్తున్న స్పందన చాలా ఆనందంగా ఉంది. ఇదే విధంగా ముందుకు కూడా మంచి రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నాను. తప్పకుండా ఈ పాట పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను."డైరెక్టర్ & కొరియోగ్రాఫర్ విజ్జు ముధిరాజ్ మాట్లాడుతూ: పవన్, రీతూ గారికి ధన్యవాదాలు. మా టీమ్ అందరికీ థ్యాంక్యూ. ఈ సాంగ్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఇలాగే ఈ పాటను ఆదరించి మరింత పెద్ద విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. ఈ వేడుకలో ఇమ్మాన్యుయేల్, తనూజ, కాజల్, అలాగే బిగ్‌బాస్ ఫేమ్ అఖిల్, నిసర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమా పోస్టర్ లాంఛ్

### డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చే వారం గ్రాండ్ థియేట్రికల్ కు రాబోతున్న యానిమేషన్ మూవీ

బహుజన చక్రవర్తిగా కీర్తి పొందిన చారిత్రక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ఆధారంగా దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి రూపొందించిన యానిమేషన్ మూవీ "సర్దార్ సర్వాయి పాపన్న". ఈ సినిమాను వి.జి.మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. దీపక్ న్యాతి నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు వహిస్తున్నారు. ఈ యానిమేషన్ మూవీ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చేవారం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్ర పోస్టర్ లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో

డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ - ఈ రోజు "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమా పోస్టర్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. దాదాపు 360 ఏళ్ల క్రితం బహుజన చక్రవర్తిగా వెలుగొందిన సర్దార్ సర్వాయి పాపన్న జీవిత కథతో వెంకటేష్ గౌడ్ దర్శక నిర్మాతగా ఈ చిత్రాన్ని రూపొందించారు. మా ఆర్కే ఫిలింస్ ద్వారా వచ్చే వారం ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఈ సినిమాను నేను చూశాను. మా వెంకటేష్ అద్భుతంగా రూపొందించాడు. సర్దార్ పాపన్న గొప్పతనం ఎక్కడా తగ్గించకుండా, ఆయన ఎన్ని పోరాటాలు చేశాడు, ఎంతమందిని ఒక్కటి చేయగలిగాడు, ఎన్ని కుట్రలను ఛేదించాడు అనేది కళ్లకు కట్టినట్లు తెరకెక్కించాడు. అన్ని కులాల వారిని ఏకం చేసి అన్యాయాలపై తిరుగుబాటు చేసిన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న. అన్యాయంగా వసూలు చేసే పన్నుల భారాన్ని ప్రజలకు తప్పించిన నాయకుడు ఆయన. ఈ సినిమా చూడాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ప్రతి ఊరిలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ మీద కూడా పాపన్న విగ్రహం పెట్టేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. నేను గతంలో సూపర్ స్టార్ కృష్ణ, సుమన్, జైహింద్, శ్రీజ లతో సర్దార్ పాపన్న మూవీని దర్శకత్వం వహించాను. ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఇప్పటికీ టీవీ ఛానెల్స్ లో ప్రసారమవుతుంటుంది. ఏడాదిన్నరగా వెంకటేష్ కష్టపడి ఈ సినిమాను రూపొందించాడు. సెన్సార్ నుంచి యు.ఎ. సర్టిఫికెట్ వచ్చింది. వచ్చే వారం భారీ ఎత్తున ఈ సినిమాను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నాం. ఈ సినిమాకు మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు.

దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి మాట్లాడుతూ - మా వి.జి. మూవీ మేకర్స్ బ్యానర్ పై "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమాను నిర్మించాం. మాకున్న వనరులకు ఇది భారీ బడ్జెట్ మూవీ అనే చెప్పాలి. అయినా సినిమా కంప్లీట్ చేసి సెన్సార్ పూర్తి చేసి రిలీజ్ కు తీసుకొస్తున్నాం. ఈ నెల 7నే మా మూవీని రిలీజ్ చేయాలని అనుకున్నాం. చిన్న సినిమాలకు థియేటర్స్ ఇబ్బందులు ఎలా ఉన్నాయో మీకు తెలుసు. ఈ నెల 14, లేదా 21న రిలీజ్ అనేది ప్లాన్ చేస్తున్నాం. సర్దార్ పాపన్న 376వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మా "సర్దార్ సర్వాయి పాపన్న" సినిమాను రిలీజ్ చేయాలని భావిస్తున్నాం. మా సినిమాను సబ్బండ వర్గాల ప్రజలంతా ఆదరిస్తారని కోరుకుంటున్నాం.

నిర్మాణ పర్యవేక్షకులు దీపక్ న్యాతి మాట్లాడుతూ - విదేశీయులు కీర్తించిన ఘన చరిత్ర సర్దార్ సర్వాయి పాపన్నది. అలాంటి పోరాట వీరుడి చరిత్రను కొందరు మరుగునపడేలా చేశారు. మంచి రచయిత, దర్శకుడు అయిన వెంకటేష్ ఎన్నో ఇబ్బందులు తట్టుకుని ఈ సినిమాను ఏఐ, యానిమేషన్ మూవీగా రూపొందించారు. సర్దార్ పాపన్న చరిత్రను పూర్తిగా అధ్యయనం చేసి గొప్ప చిత్రంగా రూపొందించారు. ఇది డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ గారి ఆర్కే ఫిలింస్ ద్వారా రిలీజ్ కు వస్తుండటం సంతోషంగా ఉంది అన్నారు.

టెక్నీషియన్స్

వీఎఫ్ఎక్స్, సూపర్ విజన్ - పి. శ్రీనివాస్
ఎడిటర్ - సతీష్ పెటేటి, మణి
సినిమాటోగ్రఫీ, విజువల్ డైరెక్షన్ - మిర్జాపురి సైమన్
లీడ్ ఏఐ విజువల్ డైరెక్టర్ - సురేష్ మల్ల
మ్యూజిక్ సూపర్ వైజర్, లిరిక్స్ - వెంకటేష్ గౌడ్ లింగంపల్లి
బ్యానర్ - వి.జి. మూవీ మేకర్స్
నిర్మాత, దర్శకత్వం - వెంకటేష్ గౌడ్ లింగంపల్లి
రిలీజ్ - ఆర్ కే ఫిలింస్ (డా.ప్రతాని రామకృష్ణ గౌడ్)
పీఆర్ఓ - చందు రమేష్